# సంక్షేమ పథకాలతో అన్నివర్గాలకు మేలు

- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన చామనపల్లి గ్రామస్తులు

ధర్మారం, నవంబర్ 25: సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు మేలు చేయడం వలన ప్రజలు తమ పార్టీలో చేరి మద్దతు పలుకుతున్నారని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు శనివారం ధర్మపురి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ధర్మారం మండలం చామనపల్లికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సుమారు 100 మంది సర్పంచ్ దాసరి తిరుపతి, వేల్పుల నాగరాజు, మందపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ గౌడ శ్రీనివాస్, సుందరగిరి మహేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టి అన్ని సామాజిక వర్గాలకు మేలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా రైతులకు తమ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని తమ ప్రభుత్వం అండగా ఉన్నారని ఆయన అన్నారు. దేశంలోనే పేద వర్గాల కోసం ఆసరా పథకం ద్వారా పింఛన్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. బాల్య వివాహాలను నిర్మూలించడానికి నిరుపేద యువతుల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా రూ. లక్ష 16 వేల సహాయం అందిస్తున్నామని గుర్తు చేశారు. అదేవిధంగా దళితులు, గిరిజనులు, మైనారిటీల ఆర్థిక అభివృద్ధి కోసం వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి ఆర్థిక సహకారాన్ని అందించిందని ఈశ్వర్ తెలిపారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయ్యేందుకు, తనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి గ్రామస్తులు మద్దతు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఇక్కడి ముంపు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పాలమాకుల తిరుపతిరెడ్డి ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బూసరాజుల శ్రీనివాస్, తీగుల్ల అంజిరెడ్డి, సుందరగిరి భూమ రాజయ్య , రాపెల్లి శ్రీను, బండారి మొగిలి, కల్వల బాపు, కలువల ఎల్లయ్య, నేరువట్ల మల్లయ్య పాల్గొన్నారు.



మంత్రి సతీమణి స్నేహలత సమక్షంలో చేరిన బొల్లి శ్యామల, మహిళలు

### మంత్రి ఈశ్వర్ సతీమణి సమక్షంలో..

ధర్మారం లో శనివారం పెద్ద సంఖ్యలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత సమక్షంలో మహిళలు బీఆర్ఎస్ లో చేరారు. బొల్లి శ్యామల, బొల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో సుమారు 50 మంది మహిళలు పార్టీలో చేరగా వారికి స్నేహలత గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని స్నేహ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఉప సర్పంచ్ ఆవుల లత, ఆర్ బి ఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, ఏఎంసి డైరెక్టర్ రేగుల లక్ష్మి ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, పార్టీ అనుబంధ సోషల్ మీడియా అధ్యక్షుడు దేవి నలినీకాంత్, పార్టీ విద్యార్థి సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ సల్వాజీ మాధవరావు, పార్టీ యూత్ నాయకులు చిదుగు సంపత్, కాంపల్లి చందు, గుమ్ముల నరసయ్య, దేవి రాజారామ్, ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ సైన్యం అప్రమత్తంగా ఉండాలి

- ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగవద్దు
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- సుద్దాల పీఏసీఎస్ చైర్మన్, రేగడిమద్దికుంట ఎంపీటీసీ సైతం
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం



పెద్దపల్లి: రేగడిమద్దికుంట ఎంపీటీసీ గడ్డం రాజమణికి గులాబీ కండువా కప్పుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/పెద్దపల్లి కమాన్/సుల్తానాబాద్ రూరల్ నవంబర్ 25: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు ప్రలోభాల పర్వానికి తెర లేపే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితుల్లో గులాబీ సైన్యం వారి కుట్రలు కుతంత్రాలను తిప్పికొట్టాలి.' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంటకు చెందిన బీజేపీ నాయకులు, సుద్దాల పీఏసీఎస్ చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి, రేగడిమద్దికుంట ఎంపీటీసీ గడ్డం రాజమణి, వారి అనచరులు మీసా సదానందం, మీసా మల్లయ్య, మల్యాల శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, సంకరి నర్సయ్య, సంకరి లచ్చయ్య, దేవిడి తిరుపతిరెడ్డి శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మండలంలోని దుబ్బపల్లిలో శుక్రవారం ఐతరాజ్‌పల్లికి చెందిన వార్డు సభ్యులు అంజనేయులు, పోచాలు, రాజిరెడ్డి, ఆంజనేయులు, మధురమ్మ, చందు బీఆర్ఎస్ మండల కన్వీనర్ ధీకొండ భూమేశ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు మొల్గురి మహేశ్‌ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కుండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజక వర్గంలో బీఆర్ఎస్‌కు ఇమ్మితి పెరుగుతుందని, పలు పార్టీల నుంచి భారీ సంఖ్యలో గులాబీ గూటికి చేరుతున్నారని వెల్లడించారు. 30న కారు గుర్తుపై ఓటేసి పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ అన్నేడి మహిపాల్ రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ కాసర్ల అనంతరెడ్డి, నాయకులు గడ్డం మోహన్ రెడ్డి, ఆవుల వెంకటేష్, తాండ్ర తిరుపతి ,అన్నేడి నిశాంత్ రెడ్డి, నల్లంగి సదయ్య, బొజ్జ సతీష్, బోయిని శ్రీనివాస్, బాలయ్య, కుమార్, కొంరయ్య, ఐలయ్య, ఒజ్జ శ్రీనివాస్, సంపత్,వివరంనేని శ్రీనివాస్ రావు, దేవరనేని మోహన్‌రావు, మాదారపు వేణుగోపాల్ రావు, దేవరనేని సంపత్‌రావు. సర్పంచ్ వీరగోని సుజాత–రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, గర్రెపల్లి ఇన్‌చార్జి పడాల ఆంజనేయగౌడ్, విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జేటి సంపత్, ఉప సర్పంచ్ మధు, నాయకులు రాజ్ కుమార్, కుందెళ్ల శ్రీనివాస్, కొంమురయ్య, ఆంజనేయులు, రజని, తదితరులు ఉన్నారు.



గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# సీఎం సభ విజయవంతంపై హర్షం

- పరిశ్రమల స్థాపనతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి కేసీఆర్ హామీ
- సభను విజయవంతం చేసిన ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 25: గోదావరిఖనిలో జరిగిన సీఎం కేసీఆర్ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు సహకరించిన బీఆర్ఎస్ శ్రేణులకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధన్యవాదాలు తెలిపారు. సభ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా రాష్ట్రంలో మెరుగైన సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు సుమారు 50వేల మంది లబ్ధిదారులు సహా మొత్తం 80వేల మంది సభకు హాజరైనట్లు తెలిపారు. నూతన పరిశ్రమల స్థాపనతో పాటు స్థానిక సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా సహకరిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. గోదావరి నదికి కరకట్ట నిర్మాణం, ఎస్‌టీపీలు, నిరుద్యోగులు ఉద్యోగాలు కావాలని సీఎంను కోరారని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మంత్రి కేటీఆర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారన్నారు. ఎన్నికల అనంతరం కేటీఆర్ ఇక్కడకు ఆహ్వానించి అభివృద్ధి పనులను ప్రారంభింపచేస్తామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. అలాంటి వాటిని ఎవరు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కౌశిక్ హరి, రమణారెడ్డి, వంగ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, గోపు ఐలయ్య, మురళీధర్ రావు, నూతి తిరుపతి, దేవరాజు, జక్కుల తిరుపతి, చిప్ప రాజేశం, గాదం నందు తిమోతి, ఐలయ్య ఉన్నారు.

# పుట్ట మధూకర్‌కు మున్నూరుకాపుల మద్దతు

- మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్

మంథని, నవంబర్ 25: మున్నూరు కాపుల మద్ధతు బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కే అని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుంచి పుట్ట మధూకర్ భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేస్తారని మున్నూరు కాపు మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నటువంటి మున్నూరు కాపులంతా ఏకం కావాలన్నారు. మంథని నియోజకవర్గంలోని మున్నూరు కాపులంతా మన మున్నూరు కాపు బిడ్డకే అండగా నిలువాలని కోరారు. మున్నూరు కాపు బిడ్డ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను సీఎం కేసీఆర్ గుర్తించి మంథని నుండి అసెంబ్లీ అభ్యర్థిత్వం ఖరారు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్ట మధుకర్‌కు మద్ధతు తెలుపుదామని మేము ఇక్కడికి వచ్చామని..మంథనికి వచ్చే సమయంలో పుట్ట మధుకర్ చేసినటువంటి అభివృద్ధిని కండ్లారా చూసామన్నారు. మంథని నియోజకవర్గంలో ఉన్న మున్నూరు కాపులంతా ఒక్కటై మున్నూరు కాపు బిడ్డ పుట్ట మధుకర్‌ను గెలిపించుకుంటే అసెంబ్లీలో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తారన్నారు. మున్నూరుకాపులంతా ఆలోచన వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అనీల్, రమేష్‌కుమార్, వినోద్‌కుమార్, కార్యదర్శి సురేష్‌కుమార్, సత్యనారాయణ, వెంకన్న, శ్రీనివాస్, ప్రకాష్, కృష్ణస్వామి, కొండ బాలయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సంపత్, శ్రీరాములు, తెలంగాణ యూత్ ప్రెసిడెంట్ బండి సంజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్నూరు కాపు మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్

# కమాన్‌పూర్‌లో మెడికల్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

- పీహెచ్‌సీలో వైద్య సేవలపై అవగాహన

కమాన్‌పూర్, నవంబర్ 25: రామగుండం మెడికల్ కళాశాల ఫస్ట్ ఇయర్ వైద్య విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు ఆదేశాల మేరకు 150 మంది వైద్య విద్యార్థుల బృందం పర్యటించింది.ఈ కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవల గురించి వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ క్షేత్రస్థాయి సందర్శనలో వైద్య విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ మొదటి సంవత్సర వైద్య విద్యార్థులు త్వరలో కుటుంబ దత్తత సర్వే చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకుని వైద్య సలహాలు, సూచనలు ఆయా కుటుంబాలకు అందించనున్నారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థులకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, అంగన్‌వాడీల్లో అందే వైద్య సేవల గురించి ప్రొఫెసర్ డా, శ్రీదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా, కల్పన, మంథని డిప్యూటీ డీఎంహెచ్‌వో రవిసింగ్, కమాన్‌పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డా, అశోక్‌కుమార్ వివరించారు.